క్లుప్తంగా

రైల్వే అండర్ టన్నెల్లో పోస్టర్లు అతికిస్తే చట్టరీత్యా చర్యలు

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణంలోని డివైడర్లు, కొత్తగా నిర్మించిన రైల్వే అండర్ టన్నెల్స్‌కు గోడలకు ఎవరు ఎలాంటి పోస్టర్లు అతికించిన వారిని గుర్తించి రైల్వే , మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని భీమవరం మున్సిపల్ కమిషనర్ శ్యామల ఓ ప్రకటన లో తెలియజేశారు. అండర్ టన్నెల్స్‌కు అతికించిన పోస్టర్లను తొలగించారు.

మోటారుసైకిల్ చోరీపై కేసు

భీమవరం: ఇంటి వద్ద పార్క్‌చేసిన ఎలక్ట్రికల్ మోటార్ సైకిల్ మాయమైందంటూ భీమవరం టుటౌన్ వంశీకృష్ణనగర్‌కు చెందిన వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు టుటౌన్ ఏఎస్సై స్వామి శుక్రవారం చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి. గత నెల 22న వంశీకృష్ణనగర్‌లో ఉండ్రాజు బాలకృష్ణ తన ఇంటివద్ద మోటారు సైకిల్ పార్క్‌చేశాడు. తర్వాత రోజు చూడగా అది కనిపించకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు.

క్యాంపస్ సెలెక్షన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

భీమవరం: పట్టణంలోని బీవీ రాజు కళాశాలలో నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో 58 మంది ఉద్యోగాలు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ ఐఆర్ కృష్ణంరాజు శుక్రవారం విలేకర్లకు చెప్పారు. కళాశాలలోని మైక్రో బయాలజీ, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ విదార్థులు ఉద్యోగాలకు ఎంపికైన వారిలో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది.

పీవీఎల్ పరామర్శ

ఆకివీడు: రోడ్డు ప్రమాదంలో గాయపడన వైసీపీ నాయకుడు కట్రెడ్డి మోహన్‌రావు కుమారుడు మణికంఠను డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహారాజు పరామర్శించారు. మండలంలోని పెదకాపవరం గ్రామంలోని మోహన్ నివాసంకు శుక్రవారం వెళ్లి ప్రమాదం జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. శస్త్రచికిత్స జరిగినందున మరింత జాగ్రత్తగా ఉండాలని మణికంఠకు పీవీఎల్ సూచించారు. పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, జేసీఎస్ కన్వీనర్ పుప్పాల పండు, వైసీపీ మండల అధ్యక్షులు అన్యం కృష్ణ, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు కఠారి రామకృష్ణ(రాము), ఎస్సైఐ నాగబాబు ఉన్నారు.

స్వచ్ఛంద సేవతో జంగిల్ క్లియరెన్స్

ఆకివీడు: ప్రతిష్టాత్మకమైన ఆకివీడు పెద్దింటి అమ్మవారి దేవాలయం వద్ద అసంపూర్తి నిర్మాణంలో ఉన్న కల్యాణ మండపం నిర్మాణానికి కసరత్తు ప్రారంభించినట్లు అభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపారు. అసంపూర్తి నిర్మాణంలో మొలిచిన పిచ్చి మొక్కల్ని స్వచ్ఛంద సేవతో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు తొలగించారు. ఈ సందర్భంగా మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి మాట్లాడుతూ ఆకివీడు ఆడపడుచు పెద్దింటి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో విశాలమైన స్థలం అమ్మవారి దేవస్థానంకు ఉందన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు మాట్లాడుతూ సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన అమ్మవారి ఆలయ కల్యాణ మండప నిర్మాణానికి దాతలు భూరి విరాళాలిచ్చి ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అభివృద్ధి కమిటీ ప్రతినిధి జంపన సుబ్రహ్మణ్యం రాజు(జేఎస్సార్), దేవస్థానం చైర్మన్ బొమ్మారెడ్డి మాధవరెడ్డి, తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ జగ్గురోతు విజయకుమార్, సమయమంతుల రామకృష్ణ, కుంకట్ల దానయ్య, కుంచాడ బాబ్జీ, మోరా శ్రీనివాస రెడ్డి, నేరెళ్ల రామకృష్ణ, కేశిరెడ్డి చిన్ని, మన్నే లలితాదేవి, పోతురాజు పాల్గొన్నారు.

స్త్రీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

కాళ్ల: మండల కేంద్రమైన కాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వారు ఆదేశాల మేరకు బేటి బచ్చావ్ బేటి పడావో నినాదంపై శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో ప్రభాకర్ మాట్లాడుతూ స్త్రీల పట్ల వివక్ష చూపకూడదని స్త్రీలను పురుషులతో సమానంగా చదివించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గులాబ్ రాజ్ కుమార్, అధికారులు దేవర విజయవతి కాళ్ల ఎంపీహెచ్ఓ విలియం హెన్రీ పాల్సన్, సూపర్‌వైజర్లు పెద్ది సుబ్బలక్ష్మి, పంతగాని పరంజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

పాలకోడేరు: మండలంలోని మోగల్లు, విస్సాకోడేరు సచివాలయాల్లో వలంటీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో కే నాగేంద్ర కుమార్ పేర్కొన్నారు. మోగల్లు సచివాలయం 2 పోస్టు ఓసి జనరల్ కు విస్సాకోడేరు సచివాలయం 2 పోస్టు ఎస్సీ జనరల్ కు రిజర్వేషన్ కేటాయించారని ఎంపీడీవో కోరారు. అర్హులైన వారు ఈ నెల 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పేకాట స్థావరంపై దాడి

పాలకోడేరు: మండలంలోని కోరుకొల్లు శివారులో శుక్రవారం పేకాట నిర్వహిస్తుండగా ఎస్సై తన సిబ్బందితో దాడి చేసి ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి 1,970 నగదు స్వాధీనం చేసుకున్నామని, వీరిని కోర్టులో హాజరు పరుస్తామని ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు.

అందరికీ సంక్షేమ పథకాలు

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు
- గ్రామాల్లో సందడిగా వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం



కాళ్ల: కలవపూడి గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పీవీఎల్

కాళ్ల: జగన్ పాలనలో సచివాలయాలో అందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు స్పష్టం చేశారు. కాళ్ల మండలం శివారు కలవపూడి గ్రామంలో పార్టీ నాయకులు, జిల్లా ఆక్వా సలహా మండలి సభ్యులు పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు ఆధ్వర్యంలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎప్పుడూ ముందుంటారని అన్నారు. చేసిన పనిని ప్రజలకు తెలియజేయలనే ఆలోచనతో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల బోర్డును ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేస్తున్న దమ్మున్న నాయకుడని సీఎం జగన్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కలవపూడి సొసైటీ అధ్యక్షుడు బర్రె గంటయ్య, మాజీ అధ్యక్షుడు పెనుమత్స దుర్గాప్రసాద్ రాజు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామ కృష్ణంరాజు,బొండు రాజు, తోటకూర చిన్న,నాని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవరత్నాలతో ప్రజలకు మేలు

ఆకివీడు: నీతి, నిజాయితీగా, సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా నాలుగున్నరేళ్ల సీఎం జగన్ పాలన ముందు అబద్ధాల చంద్రబాబు పద్నాలుగున్నరేళ్ల పాలన దిగదుడుపేనని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు ఎద్దేవా చేశారు. మండలంలోని కోళ్లపర్రు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయం వద్ద అభివృద్ధి పనుల డిజిటల్ బోర్డును, గ్రామ ప్రధాన సెంటర్‌లో వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పకుండా, మడం తిప్పకుండా పథకాల్ని అందజేశారని చెప్పారు. నవరత్నాల పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా వైసీపీ అధ్యక్షుడు కేశిరెడ్డి దిలీప్, గ్రామ వైసీపీ అధ్యక్షుడు పాశం నర్సింహారావు, ఆర్బీకే గ్రామ అధ్యక్షుడు కేశిరెడ్డి వెంకటరత్నం, కేశిరెడ్డి వాసు, దింటకుర్తి నాగేశ్వరరావు , గ్రామ వైసీపీ నాయకులు తాటిపర్తి యేసుబాబు, ఇస్సాకు బాబు, శాకమూరి కృష్ణ, కేశిరెడ్డి సత్యనారాయణ, చక్రఫణి, తోట కృష్ణారావు, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల బూత్‌కన్వీనర్ అంబటి రమేష్, జెసీఎస్ కన్వీనర్ పుప్పాల పండు, వైసీపీ మండల అధ్యక్షుడు అన్యం కృష్ణ, ఎస్కె. హుస్సేన్, ఎంపీపీ కోఆప్షన్‌సభ్యులు షరీక్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే రావాలి

ఉండి: ప్రజలు సంతోషంగా ఉండాలంటే మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, మండలపార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని పాందువ్వలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామపార్టీ అధ్యక్షుడు అల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, బ్యాంక్ డైరెక్టర్ కరిమెరక శివనాగరాజు, గ్రామపార్టీ ప్రధాన కార్యదర్శి గొంతే హరీష్, సోడదాసి శ్రీనివాస్, గాతల వెంకన్న, దెందుకూరి నర్సింహరాజు, తాండ్ర రాంబాబు, పెన్మత్స వెంకటసత్యసుబ్బరాజు, పెల్లూరి అప్పన్న, గులిపిల్లి సుబ్బారావు, దవిలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

భీమవరం పట్టణంలో..

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక 8వ వార్డులో శుక్రవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా సంక్షేమ నివేదికను ఆవిష్కరించి, అనంతరం వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో డీసీఎంస్ చైర్మన్ వెండ్ర వెంకటస్వామి, మేడిది జాన్సన్, కామన నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ మళ్ళీ సీఎం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సభలో నల్లం రాంబాబు, ఏఎస్ రాజు, కోడే యుగంధర్, గంటా సుందర్ కుమార్, కరిముల్లా భాష, పాలవెల్లి మంగ, గాదిరాజు రామరాజు, కందికట్ల ఎడ్వర్డ్, పాలపర్తి జోనా, గుంటి ప్రభు, మద్దుల కరుణాకర్, బొత్స ధర్మ, కడలి శ్రీను, పెన్నాడ శ్రీను, కానబోయిన వెంకటరమణ, వండర్ విజయదుర్గ పాల్గొన్నారు.

మత్స్యపురిలో

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు తెలిపారు. మత్స్యపురిలో శుక్రవారం నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మత్స్యపురి పరిధిలో సుమారు 30 కోట్ల రూపాయల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని వివరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, వైసీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, గొలగాని సత్యనారాయణ, గూడూరి ఓంకార్, కురెళ్ల కాశి, ఏసురాజు, వీరవల్లి శ్రీనివాస్, చికిలే మంగతాయారు పాల్గొన్నారు.

మన భవిష్యత్తు బాగుండాలంటే జగనే కావాలి

పాలకోడేరు: మన భవిష్యత్తు బాగుండాలంటే జగనన్న మన రాష్ట్రానికి కావాలని పెన్నాడ గ్రామ సర్పంచ్ చిల్లా అనూష స్పష్టం చేశారు.శుక్రవారం పెన్నాడ అగ్రహారం సచివాలయం 2 లో జరిగిన రాష్ట్రానికి మళ్ళీ జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మి తులసి, ఎంపీటీసీ ఆరేపల్లి పెద వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి కె లక్ష్మి, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ వరలక్ష్మి పాల్గొన్నారు.



ఆకివీడు: కోళ్ళపర్రు గ్రామ సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న పీవీఎల్



ఉండి:పాందువ్వలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ

సచివాలయ వ్యవస్థతో సంక్షేమ పాలన

భీమవరం అర్బన్: దేశంలో ఏ రాష్ట్రంలోను లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి గ్రామీణ స్థాయిలోనే ప్రజల సమస్యలను పరిష్కరించి సంక్షేమ పాలన అందిస్తున్నారని ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలంలోని గుట్లపాడు గ్రామంలో ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ అందరికీ అందుబాటులో ఉందన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, రాష్ట్ర ఔట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ, సర్పంచ్ ఒడుగు ముత్యాలరావు, చెలంకూరి సత్యనారాయణ మూర్తి, చెలంకూరి శివ హనుమాన్, జవ్వాది గణేష్, కొట్టి కుటుంబరావు, సర్పంచ్‌లు చిల్లే వెంకటేష్, బూరబత్తుల రామ్మూర్తి పాల్గొన్నారు.



భీమవరం అర్బన్: గుట్లపాడులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



భీమవరం(ప్రకాశం చౌక్): వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



పాలకోడేరు: పెన్నాడ అగ్రహారం సచివాలయం-2లో ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న నాయకులు

రాజకీయాలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు
- ఉండిలో గడపగడపకు మన ప్రభుత్వం



ఉప్పుగుంటలో లబ్ధిదారులకు సంక్షేమ బ్రోచర్‌లు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో కుల, మత రాజకీయాలకు అతీతంగా సంక్షేమం , అభివృద్ధి పరుగులు పెట్టించారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శుక్రవారం ఉండి నాల్గవ సచివాలయ పరిధిలో ఉప్పుగుంట, రాజులపేట ప్రాంతాల్లో సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించి సంక్షేమ పథకాల బ్రోచర్‌లు పంపిణీ చేశారు.అలాగే ఆయా ప్రాంతాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పీవీఎల్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి గ్రామంలోని నిరుపేదలు, అర్హులైన ప్రతి ఒక్కరూ జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధిని సాధించారని అన్నారు. ఏ ఒక్కసామాజిక వర్గాన్ని విడిచిపెట్టకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ దేశ, రాష్ట్ర చరిత్రలోనే నిలిచిపోయే పాలన జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రజలకు ఇంత గొప్ప పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రుణం తీర్చుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గమహంకాళి, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, యేడిద వెంకటేశ్వరరావు, రణస్తుల మహంకాళి, కమతం బెనర్జీ, రాయి సతీష్, అంగర రాంబాబు, శేషాద్రి శ్రీను, మునుకోలు సింహాచలం, గాంధీరాజు, గుండు నాగేశ్వరరావు, వెంకట్రాజు, బొచ్చా అచ్చారావు, వాల్టర్‌లాల్, తాడేపల్లి లల్లు, జంపా నాగేశ్వరరావు, నిమ్మల కేశవకుమార్, వద్రే పైడియ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

భీమవరం: నియోజవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి అధికారులతో స్థానిక క్యాంపు కార్యాలయంలో సమీక్ష జరిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల నివేదికలను ఎప్పటికప్పుడు తనకు అందించాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడైనా ఆటంకాలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా పలు అభివృద్ధి పనులకు సంబంధించి ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలకు త్వరలోనే నిధులు మంజూరు అవుతాయన్నారు. అభివృద్ధి పరంగా భీమవరం నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు శాయశక్తులా కృషి చేస్తున్నామని అన్నారు. భీమవరం, వీరవాసరం మండలాల్లో జలజీవన్ మిషన్ పథకంలో జరుగుతున్న తాగునీటి పైప్లైన్ పనుల, ఓహెచ్ ఆర్‌ల నిర్మాణ పనుల పురోగతిపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. భీమవరం పట్టణంలో కూడా అమృత పథకం లో నిర్మించిన మూడు రిజర్వాయర్లను త్వరలోనే ప్రజా వినియోగంలోకి తీసుకువస్తామని అన్నారు. ప్రతి వార్డులో కూడా సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణాలను చేపట్టామన్నారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, ఎంఈ త్రినాథరావు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ గౌరు, డీఈ శ్రీనివాస్, ఏఈ సత్యనారాయణ, వీరవాసరం ఎంపీడీఓ జ్యోతి , పంచాయతీరాజ్ డీఈ జి.స్వామి నాయుడు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ కనకారావు తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ఎయిడ్స్ రోగులపై కక్షసాధింపు సరికాదు

ఆకివీడు:ఎయిడ్స్ రోగులకు కక్ష సాధింపు చర్యలు సరికాదని ఆకివీడు రూరల్ సీఐ సత్యనారాయణ సూచించారు. అజ్జమూరు గరువు ప్రాంతంలోని స్వర్గీయ డాక్టర్ జానకమ్మ నివాసం వద్ద వృద్ధుల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం శుక్రవారం జరిగింది. సీఐ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. దీంతో వ్యాధిగ్రస్తులు తగ్గారని చెప్పారు. ఈ సందర్భంగా రోగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్‌ల ఆధ్వర్యంలో స్థానిక సీహెచ్‌సీ ఆసుపత్రి వద్ద ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ రోగులకు బియ్యం, నిత్యవసర వస్తువులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి బంగారయ్య, లయన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మకు సామూహిక కుంకుమ పూజలు

భీమవరం (ప్రకాశంచౌక్): మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద మండలి మాల దీక్షాపరులతో సామూహిక కుంకుమ పూజలు ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ధర్మకర్తలమండలి సభ్యులు సీహెచ్ శేషగిరి, ఆలయసహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ పాల్గొన్నారు

సోమేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక గునుపూడిలో ఉన్న పంచారామ క్షేత్రం శ్రీ సోమేశ్వర జనార్ధన స్వామి వార్ల దేవస్థానంలో కార్తీకమాసోత్సవాల్లో భాగంగా 18వ రోజు శుక్రవారం భక్తులు దర్శనాల ద్వారా రూ.17,300లు, పూజా రుసుముల ద్వారా రూ.18,766 ఆదాయం వచ్చిందని ఈఓ డి.కృష్ణంరాజు తెలిపారు. ఉదయంనుంచి స్వామివార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించామన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భీమవరం అర్బన్: మండలంలోని తాడేరు విద్యుత్ కేంద్ర పరిధిలో శనివారం 33 కేవీ లైన్లపై చెట్లు, కొమ్మలు తొలగించుట, వార్షిక మరమ్మతులు నిమిత్తం పలు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్‌ఖాన్ శుక్రవారం తెలిపారు. ఏపీ టిడ్కో ఏరియా, తాడేరు, యమునాపల్లి, కొత్రపాడు, బేతపూడి, కరుకువాడ,పెదగరువు, చినగరువు, రాజుల గరువు, వెంప, శ్రీరామపురం, తుందుర్రు, జొన్నలగరువు గ్రామాలతోపాటు వీర వాసరం మండలంలోని దూసనపూడి, మత్స్యపురిపాలెం, కమతాలపల్లి, బాలే పల్లి గ్రామాలతోపాటు తుందుర్రు గోదావరి మెగా ఆక్వా ఫుడ్ పార్కుకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎయిడ్స్‌పై అవగాహనతో ఉండాలి



భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



భీమవరం: ఎయిడ్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం చేస్తున్న పంపిణీ దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): హెచ్ఐవీ సోకిన వ్యక్తులను వివక్షతకు గురి కాకుండా వారు సమాజంలో ఒక భాగమని గుర్తించి వారిలో ఆత్మ స్థైర్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.మహేశ్వరరావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ఏరియా ప్రభుత్వ హాస్పటల్ నుంచి నిర్వహించిన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హెచ్ఐవి నివారణకు ప్రచార,అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుయన్నారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ కేసులు తగ్గుముఖం పట్టినప్పటికి ప్రచార కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్ఐవి ఉన్నప్పటికీ మంచి పౌష్టికాహారం, వ్యాయామంతో పాటు ఏఆర్టీ సెంటర్లు ఉచితంగా అందించే మందులను క్రమం తప్పకుండా వాడటం వల్ల ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చునని మహేశ్వరరావు విశిష్ట వైద్య సేవలు అందించిన వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు 30 మందికి ప్రసాంశ పత్రాలు, బహుమతులను ఆయన అందించారు. ఈ సందర్భంగా భీమవరం దివ్య జ్ఞాన సమాజం వారి సహకారంతో 50 మంది హెచ్ఐవీ, ఎయిడ్స్ పెషేంట్లుకు పోషకాహార కిట్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.ఎం వీరాస్వామి, ఏఆర్టీ సెంటర్ వైద్యులు డాక్టర్ ఎం.గోవిందుబాబు, డా.బి. ప్రసాద్, తణుకు బ్లడ్ బ్యాంకు అధినేత,ఏఆర్టీ కౌన్సిలర్ శ్రీనాథ్ పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్ల అందజేత

భీమవరం: ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమవరంలో శుక్రవారం కృష్ణా యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుంచి సబ్ జైలు వరకూ ర్యాలీ నిర్వహించారు. సంఘం ప్రాజెక్టుడైరెక్టర్ పి అర్చన, కేవైఎస్ఎస్ సిబ్బంది నేతృత్వంలో హెచ్ఐవీ బాధితులకు పౌష్టికాహార కిట్స్‌ను పంపిణీ చేశారు. ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా పట్టణంలోని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నడిపల్లి మహేష్, బొండా రాంబాబు, కోశాధికారి కోట్ల నాని పాల్గొన్నారు. డీఎన్నార్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కర్సపాండెంట్ గాదిరాజు సత్యనారాయణరాజు, ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు మాట్లాడుతూ హెచ్ఐవీ నివారణకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి విస్తృతంగా ప్రచారం చేస్తుందన్నారు. అలాగే మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు సుధీర్, పులిదిండి అంబేద్కర్, రవి కిరణ్, బంటుమిల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు. స్వేచ్ఛా మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి నుంచి సబ్ జైలు వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ధర్మావతి, తదితరులు పాల్గొన్నారు.